www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 23 జనవరి 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



'జగనన్నకు చెబుదాం' అర్జీలకు పరిష్కారం : కలెక్టర్

నెల్లూరు :జగనన్నకు చెబుదాం (స్పందన) అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఎం హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, డిఆర్ఒ లవన్న, ట్రైని కలెక్టర్ సంజనా సిన్హా జడ్పీ సీఈవో చిరంజీవి తో కలిసి జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతి పత్రాలను కలెక్టర్ స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్పందనకు వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధికారుల ను ఆదేశించారు. డిఆర్డిఏ పిడి సాంబశివారెడ్డి, డిపివో సుస్మిత, హౌసింగ్,మెప్మా ఐసిడిఎస్ పిడిలు నాగరాజు, రవీంద్ర, ఇరిగేషన్ ఎస్ఈ కష్ణమోహన్, సిపిఓ రాజు, బీసీ, ఎస్సీ, మైనారిటీ, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు వెంకటయ్య, డిడి రమేష్, నిర్మలాదేవి, పరిమళ ఉన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

జిల్లా ఓటర్లు 19.08 లక్షలు..!

◆కలెక్టర్ తుది జాబితా విడుదల
◆పురుషులు : 9,35,195, మహిళలు 9,73,089
◆పోలింగ్ కేంద్రాలు 2,317

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

భారత ఎన్నికల సంఘం ఆదేశాల ఓటర్ల తుది జాబితా విడుదలైంది. సోమవారం కలెక్టర్ ఎం. హరినారాయణన్ విడుదల చేశారు.. కలెక్టరేట్‌లోని కలెక్టరు ఛాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతి నిధులతో ప్రత్యేక సంక్షిప్త సవరణ 2024పై సమావేశం నిర్వహించారు. అధికారులు పూర్తి స్థాయిలో పరిశీలించిన తరువాత ఈ తుది ఓటర్ల జాబితా ప్రకటించారు. జిల్లాలో మొత్తం 2317 పోలింగ్ కేంద్రాల పరిధిలో 19,08,498 మంది ఓటర్ల జాబితాలో నమోదయ్యారు. వీరిలో 9,35,195 మంది పురుషులు, 9,73,089 మంది మహిళలు, ఇతరులు 214 మంది ఉన్నారు. ఇందులో కందుకూరులో 2,26,646 మంది, కావలిలో 2,34,119, ఆత్మకూరులో 2,12,860, కోవూరులో 2,61,111, నెల్లూరు సిటీ 2,37,622, నెల్లూరు రూరల్ 2,67,671, సర్వేపల్లి 2,29,102, ఉదయగిరి 2,38,555 మంది ఓటర్లు జాబితాలో ఉన్నారు. జిల్లాలో 8 నియోజకవర్గాల పరిధిలో 222 ఎన్ఆర్ఐ ఓటర్లు ఉండగా, 590 మంది సర్వీసు ఓటర్లు, 24,765 మంది పిడబ్ల్యుడి (వికలాంగులు) ఓటర్లు ఉన్నారు. అధికారులు వయస్సుల వారీగా జాబితా తయారు చేశారు. 18 సంవత్సరాలు నిండిన యువకులు భారీగా నమోదు చేసుకున్నారు. 8 నియోజకవర్గాల్లో 18-19 మధ్య వయస్సు గల వారు 36,175మంది, 20-29 మధ్య వయస్సు గల వారు 3,12,440 మంది, 30-39 మధ్య వయస్సు గల వారు 4,93,451 మంది, 40-49 మధ్య వయస్సు గల వారు 4,29,668మంది, 50-59 మధ్య వయస్సు గల వారు 3,13,492 మంది, 60-69 మధ్య వయస్సు గల వారు 1,96,829 మంది, 70-79 మధ్య వయస్సు గల వారు 97,004, 80 సంవత్సరాలు వయస్సు పైబడినవారు 28,849మంది ఉన్నట్లు జాబితాలో కలెక్టర్ తెలియజేశారు.

పారదర్శకంగా తుది ఓటరు జాబితా : కలెక్టర్

పారదర్శకంగా తుది ఓటరు జాబితాను రూపొందించామని, రాజకీయపార్టీల ప్రతినిధులు, ప్రజలు సూచనలు, ఫిర్యాదులను పరిగణలోకి తీసుకుని ఓటరు జాబితాను తయారు చేసినట్లు కలెక్టర్ హరినారాయణన్. గతేడాది అక్టోబర్ 27 నుంచి డిసెంబర్ తొమ్మిది వరకు వచ్చిన అన్ని

తుది ఓటర్ల జాబితా విడుదల చేస్తున్న కలెక్టర్ హరినారాయణన్

క్లెయిమ్స్, అబ్జక్షన్లను పరిష్కరించినట్లు కలెక్టరు తెలిపారు. ఫామ్స్-6కు సంబంధించి అన్ని నియోజకవర్గాల్లో 62,696 దరఖాస్తులు రాగా, 53,777 దరఖాస్తులు పరిష్కరించామని, 8,915 దరఖాస్తులు తిరస్కరించామన్నారు.4 సాంకేతిక కారణాలతో పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఫామ్-6ఎకు సంబంధించి 21 దరఖాస్తులు రాగా 9 పరిష్కారం కాగా, 12 తిరస్కరించినట్లు చెప్పారు. ఫామ్-7కు సంబంధించి 63,888 దరఖాస్తులు రాగా 54,698 పరిష్కరించామని, 8,160 తిరస్కరించగా, 580 పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. ఫామ్స్-8కు సంబంధించి 73,102 దరఖాస్తులు రాగా, 68,859 పరిష్కారం కాగా, 2,654 తిరస్కరించినట్లు, 1589 పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. 39,479 మరణించిన ఓటర్లు, 12,830 డూప్లికేట్ ఓట్లు తొలగించినట్లు కలెక్టర్ చెప్పారు. షిఫ్టెడ్ ఓటర్లు 72,329మంది తొలగించినట్లు చెప్పారు. 29 ఫిర్యాదులు వచ్చాయని, దినపత్రికల్లో 16 విమర్శనాత్మక వార్తలు ప్రచురితం కాగా, విఆర్ఒలు వీటిపై పూర్తిస్థాయిలో విచారించి నివేదికను అందజేసినట్లు చెప్పారు. కొందరు వ్యక్తులు ఎక్కువ ఓటరు చేర్పులు, తొలగింపులపై ఎక్కువ అప్లికేషన్లు పెట్టడంపై విచారణ చేపట్టి 8మందిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి చర్యలకు ఉపక్రమించినట్లు చెప్పారు. కళాశాలల్లో ప్రత్యేక ఓటు నమోదు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా 18, 19 సంవత్సరాల యువతీ యువకులు ఎక్కువగా ఓటు నమోదు చేసుకున్నారు. జిల్లాలో సుమారు 36వేలకు పైగా కొత్త ఓటర్లు నమోదయ్యాయరని చెప్పారు. ఓటరు హెల్ప్‌లైన్ యాప్, ఇసిఐ వెబ్‌సైట్ ద్వారా ప్రతిఒక్కరూ తమ ఎపిక్ కార్డు ఆధారంగా తమ ఓటును చెక్ చేసుకోవచ్చన్నారు. సంక్షిప్త సవరణ 2024 నిరంతర ప్రక్రియ అని, నామినేషన్‌కు వారం ముందువరకు కూడా వచ్చిన ఓటరు అప్లికేషన్లను పరిశీలించి నమోదుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం తుది ఓటరు జాబితా ప్రతులను కలెక్టర్ విడుదల చేసి రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. అన్ని డిఆర్ఒ, తహశీల్దారు కార్యాలయాల్లో జాబితా ప్రచురించినట్లు చెప్పారు. సమావేశంలో డిఆర్ఒ లవన్న, ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ, రాజకీయపార్టీల ప్రతినిధులు వైకాపా నుంచి వై.మురళీధర్‌రెడ్డి, టీడీపీ నుంచి షేక్ రసూల్, ఉచ్చి భువనేశ్వరప్రసాద్, బీజేపీ నుంచి బి. శ్రీనివాసులు, కాంగ్రెస్ నుంచి ఎ. బాలసుధాకర్, బిఎస్పీ నుంచి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల అరెస్టుపై వెల్లువెత్తిన నిరసనలు

కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ - పలుచోట్ల రాస్తారోకో

నెల్లూరులో నిరసన ర్యాలీ

ప్రజాశక్తి-నెల్లూరు : హామీలను అమలు చేయాలని కోరుతూ 42 రోజుల నుంచి ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం అప్రజాస్వామికమని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ విమర్శించారు. విజయవాడలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు చేస్తున్న నిరవధిక దీక్షలను భగ్నంచేసి వారిని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నగరంలో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. బాలాజీనగర్ ప్రాంతంలోని డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్ నుంచి పూలే దంపతుల విగ్రహం, ఆత్మకూరు బస్టాండ్, ఏబిఎం కాంపౌండ్ వరకు ఈ ప్రదర్శన సాగింది. అనంతరం అక్కడ నిర్వహించిన సభకు సిపిఎం నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ అంగన్‌వాడీలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న ఆందోళన 42వ రోజుకు చేరిందన్నారు. ప్రభుత్వం సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కరించకుండా నిర్బంధించి ఉద్యమాన్ని అణిచివేసేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి అంగన్‌వాడీలకు గౌరవ వేతనం కాకుండా కనీస వేతనంగా రూ.26వేలు అందజే యాలన్నారు. అంగన్‌వాడీలను పోలీసులు అక్రమ అరెస్టు చేయడాన్ని సిపిఎం జిల్లా కమిటీ ఖండిస్తుందన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రెహానాబేగం మాట్లాడుతూ అర్ధరాత్రి సమయంలో మహిళలు అని చూడకుండా అంగన్‌వాడీలపై పోలీసులు వ్యవమరించిన తీరు దారుణమన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు అంగన్‌వాడీలకు ఏదైతే హామీలు ఇచ్చారో వాటిని అమలు చేయాలన్నారు. సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల క్రిష్ణయ్య, అంగన్‌వాడీ జిల్లా అధ్యక్షురాలు సుజాతమ్మ, ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌బీ,శివకుమారి, రైతు సంఘం నాయకులు మూలె వెంగయ్య, కౌలు రైతుసంఘం నాయకులు తుళ్లురు గోపాల్, వ్యవసాయ కార్మిక సంఘం ఎం.పుల్లయ్య సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, పి. సూర్యనారాయణ, సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండాప్రసాద్, అంగన్‌వాడీ నాయకులు సంపూర్ణమ్మ, నాగభూషణమ్మ, శాంతి, రత్న, శారమ్మ, మల్లెమ్మ, శైలజ పాల్గొన్నారు.

కందుకూరు : గత 42 రోజులుగా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు సమ్మె చేస్తుంటే పరిష్కరించకుండా వారిని అక్రమ పద్దతిలో అరెస్టు చేయడం దారుణమని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. సోమవారం విజయవాడ వెళ్తున్న అంగన్‌వాడీలను, సిఐటియు నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేసి కేసులు నమోదు చేయడం, బెదిరింపులకు పాల్పడడం వంటి చర్యలు నిరసిస్తూ కందుకూరు పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక అంకమ్మ గుడి వద్ద నుండి కందుకూరు పట్టణ పోలీస్ స్టేషన్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. పోస్టాఫీస్ సెంటర్ లో రాస్తారోకో జరిగింది. సిఐటియు నాయకులు జి వెంకటేశ్వరు, జివిబి కుమార్‌లను తక్షణమే విడుదల చేయాలని పట్టణ పోలీస్ స్టేషన్ ఎదుట అంగన్‌వాడీలు బైఠాయించి నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి డౌన్ డౌన్ అంటూ నినదించారు. రాస్తారోకోను ఉద్దేశించి సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య,సిఐటియు జిల్లా నాయకులు ఎస్.ఎ గౌస్ మాట్లాడారు. సిఐటియు కందుకూరు,ఉలవపాడు, వలేటివారిపాలెం, గుడ్లూరు, లింగసముద్రం మండల నాయకులు డి రామ్మూర్తి, ఎస్.డి గౌస్ బాషా,సాదు చెన్నకేశవులు, వాకా.లతారెడ్డి, ఎం.జయలక్ష్మీ,ఎస్.కే అమీరున్నీసా, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) కందుకూరు ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు కే రాజేశ్వరి, ఎస్.కె రహంతున్నీసా, ఉలవపాడు ప్రాజెక్టు అధ్యక్షులు సి.హెచ్. ఇందిరావతి, సిఐటియు నాయకులు ఎస్ పవన్ కుమార్,టి. వెంకట్రావు, ఐద్వా నాయకులు ఎస్.కె మల్లిక, ఎం.పద్మ, తోపాటు అంగన్వాడి యూనియన్ వివిధ సెక్టార్ లీడర్లు ఏ.ప్రభావతి,జి.శశికళ, యు నాగలక్ష్మి, ఎం పద్మ, సిహెచ్ పద్మజ,హెల్పర్లు కే శైలజ బి.వరలక్ష్మి,పొదిలి నయోమి ,లింగాబత్తిన.సుజాత, ఆర్ జ్యోతి, జెట్టి వసంత, కొల్లూరి రాధా, ఎఅరుణ ఉన్నారు.

కందుకూరులో..

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -పొదలకూరు :రాష్ట్ర చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేశారని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఆర్ వై పాలెం గ్రామంలో సోమవారం వివిధ అభివద్ధి పనులకు ఆయన సోమవారం ప్రారంభోత్సవాలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గాన్ని సంపూర్ణంగా అభివద్ధి చేశానన్నారు. అర్.వై. పాలెం గ్రామ పంచాయతీలో వివిధ అభివద్ధి పనుల కింద రూ. 8 కోట్ల 45 లక్షలు నిధులు ఖర్చు చేశామన్నారు. కార్యక్రమంలో పొదలకూరు తహాసిల్దార్ వీర వసంతకుమార్, ఎంపీడీవో నగేష్ కుమారి పొదలకూరు జడ్పిటిసి తెనాలి నిర్మలమ్మ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు జి.గోపాల్ రెడ్డి , వాకాటి శ్రీనివాసులు రెడ్డి, ఎం. శేఖర్, సోమా భాస్కర్, మద్దిరెడ్డి రమణారెడ్డి ఉన్నారు.

ప్రింటర్ బహూకరణ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు తహశీల్దార్ కార్యాలయానికి పట్టణానికి చెందిన దామా వెంకటేశ్వర్లు రూ. 14 వేల విలువైన కంప్యూటర్ ప్రింటర్‌ను డిప్యూటీ తహశీల్దార్ జనార్ధన్‌కు సోమవారం అందజేశారు. డిటి జనార్ధన్ దామా వెంకటేశ్వర్లు కు ధన్యవాదాలు తెలిపారు. సీనియర్ అసిస్టెంట్ సింహాద్రి పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయానికి ప్రింటర్ అందజేస్తున్న దామా వెంకటేశ్వర్లు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే..

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని కోవూరు రోడ్డులో మగ్గల మిల్లు దగ్గర లైన్ వర్క్ జరుగుతున్నందున 11 కే.వీ ఉప్పు చెరువు ఫీడర్ పరిధిలో మంగళవారం ఉదయం 10:00 నుంచి సాయంత్రం 04:00 వరకు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు అసిసెంట్ ఇంజనీర్ టివి నరసిహం తెలిపారు. ఆ ఫీడర్ కింద ఉన్న ఉన్న జనార్ధన కాలనీ దుర్గమ్మ గుడి ప్రాంతం, కోవూరు రోడ్ మగ్గల మిల్లు ప్రాంతం, ఉప్పు చెరువు, ఏకలవ్య నగర్, పాలిటెక్నిక్ కాలేజీ, బందావనం, మాయ బజార్ ప్రాంత ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి: టిడిపి

ప్రజాశక్తి-కందుకూరు : అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు జీతాలు పెంచాలని 42రోజుల నుండి గాంధేయమార్గంలో నిరసన తెలియజేస్తుంటే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించడం దుర్మార్గమైన ఆలోచనా విధానానికి నిదర్శనమని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే విమర్శించారు. పాదయాత్ర సమయంలో వైసిపి అధినేత, ప్రస్తుత సిఎం జగన్మోహన్‌రెడ్డి తాము అధికారంలోకి రాగానే అంగన్‌వాడీలకు, ఆయాలకు జీతాలు పెంచడమే కాకుండా ప్రభుత్వ ఉద్యోగులతోపాటు అలవెన్స్ లు కల్పిస్తామని హామీలిచ్చారన్నారు. అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరిం చారన్నారు. హక్కుల కోసం వారు ఉద్యమిస్తుంటే అణిచివేస్తూ దుర్మార్గంగా వ్యవహ రించడం సరికాదన్నారు. తక్షణమే వారి సమస్యలను పరిష్కరిం చాలన్నారు. టిడిపి, జనసేన కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ వర్కర్లు , ఆయాలకు జీతాలుపెంచి వారిని ఆదుకుంటారని మోషే ఆశాభావం వ్యక్తం చేశారు.

'ఆక్స్‌ఫర్డ్'లో ఆటల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని స్థానిక 'బిఅర్ ఆక్స్ ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్లో సోమవారం 10వ వార్షిక క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన కందుకూరు డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఎ శ్రీనివాసులు మాట్లాడుతూ చదువంటే కేవలం సర్టిఫికెట్లు కోసం మాత్రమే కాకుండా జ్ఞానాన్ని చోధించడం, నైతిక విలువలను కలిగి ఉండేలా ఉండాలన్నారు. ఈ సందర్భంగా బిఅర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ క్రీడల వలన విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ,అంకితభావం లాంటి మంచి లక్షణాలు పెంపొం దుతాయని తెలిపారు. కందుకూరు మండల విద్యాశాఖాధి కారులుఎంవివి ప్రసాద్ గారు, కె సుబ్బారెడ్డి గారు, ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల కరస్పాం డెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కరరావు, బి నరేంద్ర బాబు, స్కూల్ డీన్ ఎం రామారావు, ప్రిన్సిపాల్స్ పి.మల్లికార్జున,ఎస్‌కె నజీర్,కె సునీత ఉన్నారు.

విజయం కోసం తలపడుతున్న విద్యార్థినులు

ప్రత్యేక ఫీజుల వసూలు చేయొద్దు : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు :డిగ్రీ కళాశాలలో పెంచినటువంటి స్పెషల్ ఫీజులు రద్దు చేయాలని, అదేవిధంగా ఒఎస్సె అనే యాప్ ద్వారా ఫీజు కట్టించుకోవడం నిషేధించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ స్పందన కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి సహకరి ంచాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా అధ్యక్షకార్యదర్శులు వెన్ను.నరేంద్ర , మెండా.శ్రీహర్ష మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు పూర్తవుతున్న విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలను ఒక్కటి కూడా అమలు చేయట్లేద న్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పదివేల కోట్ల రూపాయలు విద్యా, వసతి దీవెనలు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న కాలేజీలపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల ఫీజు పేరుతో స్పెషల్ ఫీజు జత చేసి విద్యార్థులచే కట్టించుకునే కాలేజీలు పై వెంటనే అధికారులు స్పందించాలన్నారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు. రాస్తారోకులు, ధర్నా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు పి.మనోజ్ ,డి.చరణ్ కుమార్, శివ ఉన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు

రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయండి

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రవ్యాప్తంగా 1,05,000 మంది అంగన్‌వాడీలు గత 42 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుండా పెద్ద ఎత్తున నిర్బంధం ప్రయోగిస్తుందనపి దీనిని నిరసిస్తూ ఈనెల 24న అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ కోరాఉ. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగించడం, పోరాటాన్ని అడ్డుకోవడం, అక్రమంగా అరెస్టు చేయడం, సర్వీసు నుంచి తొలగిస్తున్నట్టు ఆదేశాలు ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 24న జరిగే బంద్‌ను జయప్రదం చేసేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

ఆర్‌డిటి కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక 24వ డివిజన్ ఆర్‌డిటి కాలనీలో ప్రభుత్వం మౌలిక వసతుల కల్పన కృషి చేయాలని సిపిఎం రూరల్ కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఆ ప్రాంత వాసులు సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య మాట్లాడుతూ గత ఐదేళ్లుగా ఎటువంటి మౌలిక వసతులు కల్పించక పోవడం శోచనీయమన్నారు. సిపిఎం నెల్లూరు రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కిన్నెర కుమార్ మాట్లాడుతూ కాలనీలో మంచినీరు, రోడ్ల నిర్మాణం వంటి సౌకర్యాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు పాటల శ్రీనివాసులు, ఎస్.కె షాహినా బేగం, 24 వ డివిజన్ ఆర్‌డిటి కాలనీ సిపిఎం శాఖ కార్యదర్శికె. చిన్న రాజా, పార్టీ సభ్యులు కె.. పెంచలయ్య,ఎం. మణికంఠ,ఎం. లోకనాథం, పి. వెంకటేశ్వర్లు, ఎ. అన్నపూర్ణమ్మ, ఎ. నాంచారమ్మ, ఎ. పుష్ప ఉన్నారు.

యల్లాయపాలెంలో చంద్రబాబు సభ కోసం స్థల పరిశీలన చేస్తున్న అబ్దుల్ అజీజ్

28న కోవూరులో 'రా కదలిరా'..!

టిడిపి అధినేత చంద్రబాబురాక

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ఈనెల 28న కోవూరులో రా కదలిరా కార్యక్రమంలో పాల్గొననున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ నిర్వహిస్తున్న రా కదలిరా సభలను ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఈనెల 19న నిర్వహించారు. 28న కోవూరు నియోజకవర్గంలో నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. కొడవలూరు మండలం, యల్లాయపాళెం గ్రామంలో ఉదయం 11 గంటలకు సభ నిర్వహిం చనున్నారు. ఆపార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ సభా స్థలాన్ని పరిశీలించారు. నేడు ఆపార్టీ జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించనున్నారు. అందులో మరింత సమాచారం రానుంది. నెల్లూరుపార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల నుంచి భారీ జన సమీకరణ చేయాలని ఆపార్టీ నేతలు నిర్ణయించారు.

పిహెచ్‌సిలో ఆకస్మిక తనిఖీ

నెల్లూరు :ఇందుకూరుపేట మండలం, జగదేవి పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ స్పెషల్ ఆఫీసర్ , ఏపీ శాక్స్ స్టేట్ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ వై. కామేశ్వర్ ప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. సోమవారం నిర్వహించిన ఈ తనిఖీల్లో జిల్లా ఇంచార్జ్ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎస్ కె ఖాదరవల్లి ఉన్నారు. హెచ్.ఇ.ఓ శ్రీనివాసులు, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్ రావు, హెల్త్ సూపర్వైజర్స్ రమా, సతీష్ బాబు పాల్గొన్నారు

బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలో నూతనంగా ప్రారంభించిన టౌన్ చర్చి ఎదురుగా ఉన్న ఫేవరేట్ షాపింగ్‌లో కొనుగోలు చేసిన ఖాతాదారులకు లాటరీ పద్ధతి ద్వారా బహుమతులను పిపిజి జువెలర్స్ యజమాని సుకుమార్ గుప్తా, ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చైర్మన్ చక్కా వెంకట కేశవరావు డ్రా తీశారు. బహుమతులు పొందిన వారి పేర్లను ప్రకటించారు. సుకుమార్ గుప్తా మాట్లాడుతూ తమకు వచ్చిన ఆదాయం కొంత భాగం ఖాతా దారులకు బహుమతుల రూపంలో అంద జేస్తున్నట్లు తెలిపారు. ఫేవరెట్ షాపు యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రా తీస్తున్న దృశ్యం

బోరుకు మరమ్మతులు చేయాలి

ప్రజాశక్తి - వలేటివారిపాలెం :మండలంలోని కాకర్లవారి పాలెం రామాలయం సమీపంలోని మంచి నీటి బోరు చాలా రోజుల కిందట మరమ్మతులకు గురైంది. పాలకుల గానీ, పంచాయతీ అధికారులు గానీ పట్టించు కోలేదు. గ్రామంలోని ప్రధాన వీధిలో ఉన్న మంచినీటి బోరు మరమ్మతులకు గురవ డంతో ఆ వీధివాసులు ఇబ్బందులు పడు తున్నారు. పంచాయతీ అధి కారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించు కోవడం లేదని స్థానికులు చెబుతు న్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మంచినీటి బోరుకు మరమ్మతులు చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి : ఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు

పోలీస్ సిబ్బంది మానసికంగా చురుకుగా ఉండి ఎటువంటి అవరోధాలనైన సమర్ధవంతంగా అధిగమించే విధంగా వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలని పోలీసు సిబ్బందికి ఎస్‌పి డాక్టరు కె.తిరుమలేశ్వర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం పోలీసు క్రీడా మైదానంలో సాయుధ బలగాల వార్షిక సమీకరణను ప్రారంభించారు. పోలీసు కవాతు మైదానంలో ప్రతి సంవత్సరం జరిగే జిల్లా సాయుధ బలగాల సిబ్బంది వార్షిక సమీకరణ, రీఫ్రెష్ ట్రైనింగ్ ను ఈ సందర్భంగా ప్రారంభించారు. అనంతరం ఆయన సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో పలు కీలక సేవలు అందించే సంక్లిష్ట విభాగమే జిల్లా సాయుధ దళం మన్నారు. ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న తర్ఫీదు అంశాలను మరోసారి గుర్తు చేసుకుంటూ మరింత సమర్ధవంతంగా తీర్చిదిద్దుకునేందుకు ఈ మొబలైజేషన్ కార్యక్రమం దోహదం చేస్తుందని గుర్తు చేశారు. ఎస్‌పితోపాటు అడిషనల్ యస్.పి. శ్రీ శ్రీనివాసరావు, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



అక్రమ లే అవుట్లకు అడ్డుకట్ట వేయండి : టిడిపి

ప్రజాశక్తి -పొదలకూరు : మండలంలోని అనధికారిక లే- అవుట్లు, అక్రమ రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు అడ్డుకట్ట వేయాలని కలెక్టర్ ఎం హరినారాయణ్‌ను సోమవారం మండల టిడిపి నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. పొదలకూరు చుట్టుపక్కల సుమారు 377 ఎకరాల్లో 52 అనధికారిక లే-అవుట్లు వెలిసి ఉన్నా యని తెలిపారు. వాటిలో చాలావరకు బినామీ పేర్లతో ఉన్నాయన్నారు. మరికొన్ని ప్రభుత్వ అధికారుల పేర్లతో ఉన్నాయన్నారు. ఇవన్నీ కూడా డిటిసిపి, నుడా అనుమతులు లేనివే ఉన్నాయన్నారు. కన్వర్షన్ భూములను ప్లాట్లుగా మార్చి అమ్ముతున్నారన్నారు. కలెక్టర్‌ను కలిసినవారిలో టిడిపి పట్టణ అధ్యక్షులు బొద్దులూరు మల్లికార్జున నాయుడు, మండలాధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు, నాయకులు కోడూరు భాస్కర్ రెడ్డి, బి. సుబ్బయ్య, డి. సుబ్బానాయుడు, కె. వెంకటేశ్వర్లు నాయుడు, ఎమ్. వెంక టేష్, సుందరరామి రెడ్డి, కె. సురేష్ యాదవ్, కె. నారయ్య, జి .మహేష్ ఉన్నారు.

'స్పందన'కు ఏడు అర్జీలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పురపాలక సంఘ కార్యాలయములో సోమవారం నిర్వహించిన స్పందన డయల్ యువర్ కమిషనర్ కార్యాక్రమానికి 7 అర్జీలు వచినట్లు మున్సిపల్ కమీషనర్ ఎస్.మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమములో అందరు సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు. పారిశుధ్యం వంటి సమస్యల పరిష్కారానికి 9177700267నకు ఫోన్ ద్వారా తెలియజేయాలని కమిషనర్ పట్టణ ప్రజలకు సూచించారు.

శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

జగనన్న సంక్షేమానికి ప్రతిపక్షం వక్రభాష్యాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నవరత్నాల పథకాల ప్రజలకు అందచేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీతో పాటు మిగిలిన పార్టీలు కూడా వక్రభాష్యాలు చెప్తాయని, ప్రస్తుత ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జగనన్న సంక్షేమ పథకాలనే మరింత గా నమ్మి అందజేస్తామని చెప్తుకుంటూ తిరుగుతున్నారని, అలాంటి వారికి ప్రజలే బుద్ధి చెప్తారని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. సోమవారం విజయభేరి యాత్రలో భాగంగా మండలంలోని అప్పారావుపాళెం గ్రామంలో ఎంఎల్‌ఎ పర్యటించారు. ఈ సందర్భంగా అప్పారావుపాళెంలో ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు పూర్తి చేసుకున్న పలు అభివృద్ధి పనులను, టిటిడి ట్రస్టు ద్వారా నిధులు మంజూరైన ఆలయ నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామానికి వచ్చేసిన ఎంఎల్‌ఎ విక్రమ్ రెడ్డికి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ప్రచారరథం మీదుగా సాగిన విజయభేరి యాత్రలో ఎంఎల్‌ఎ మేకపాటి ప్రజలకు అభివాదం చేస్తూ సాగారు. ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి తమ ప్రాంతానికి రావడంతో ఆహ్వానం పలుకుతూ ప్రభుత్వానికి జేజేలు పలికారు. తొలుత అప్పారావుపాళెం గ్రామ పంచాయతీలో పడమర ఎస్‌టి కాలనీలో జెడిపి నిధులు రూ.10లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న అంతర్గత సిమెంటు రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన రూ.39లక్షల నిధులతో నిర్మాణం పూర్తి చేసుకున్న సిసి రోడ్లను ప్రారంభించారు. తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు ద్వారా ఎస్‌సి కాలనీలో అంజనేయస్వామి గుడి నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. పంచాయతీలో పేదలకు వైద్యసేవలు అందించేందుకు నిర్మాణం పూర్తి చేసుకున్న వైఎస్‌ఆర్ హెల్త్ క్లినిక్ భవనాన్ని, నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. రైతుల అభ్యున్నతి కోసం నిర్మాణం పూర్తి చేసుకున్న రైతు భరోసా కేంద్రాన్ని, ఓ దాత సహకారంతో గ్రామస్తులకు ఉపయోగపడేవిధంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయ భవనాన్ని ఎంఎల్‌ఎ విక్రమ్‌రెడ్డి ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎంఎల్‌ఎ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 15 సంవత్సరాల తరువాత అప్పారావుపాళెం పంచాయతీలో ప్రజలు వైసిపికి మెజారిటీ అందించారని, ప్రజలు తమ పట్ల పెట్టిన నమ్మకాన్ని ఒమ్ము కాకుండా ఆత్మకూరు నియోజకవర్గంలోనే అప్పారావుపాళెం గ్రామాన్ని మోడల్ విలేజ్‌గా మారుస్తామని చెప్పామన్నారు. అందుకు సంక్షేమ పథకాలు మాత్రమే కాకుండా అభివృద్ధి నిధుల కింద రూ.10కోట్ల వరకు నిధులు అప్పారావుపాళెం పంచాయతీకి అందజేశామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తెచ్చిన వలంటీర్ల, సచివాలయ వ్యవస్థ ద్వారా సంస్కరణల ద్వారానే గ్రామ సుపరిపాలన సాధ్యమైందని, ప్రతి ఒక్కరినీ ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రోత్సాహించడం, ఆర్థికంగా మారాలన్నారు. ఒక్క అప్పారావుపాళెం పంచాయతీలోనే రూ.25కోట్ల వరకు నిధులు అందజేసినట్లు తెలిపారు. సంక్షేమ కార్యక్రమాల కింద రూ.18కోట్లు అందజేశామని, రోడ్లు, డ్రెయిన్ల కోసం సంవత్సర రోజుల్లో రూ.40లక్షలు ఖర్చుచేశామని. విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అప్పారావుపాళెంలో పాఠశాలకు సర్కారు సుందరంగా తీర్చిదిద్దేందుకు రూ.కోటి వరకు ఖర్చు చేసినట్లు ఎంఎల్‌ఎ తెలియజేశారు. గ్రామంలో మిగిలిన అభివృద్ధి పనులను కూడా పూర్తి చేయనున్నట్లు వివరించారు. పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూము ఏర్పాటు చేసి విద్యార్థులు సాంకేతిక విద్యను అందించేలా కృషి చేస్తున్నామన్నారు. సచివాలయం పరిధిలో సమస్య నమోదు పుస్తకం ఏర్పాటు చేసినట్లు, గ్రామస్తులు తమకున్న సమస్యలను వలంటీర్ ద్వారా ఆ పుస్తకంలో నమోదు చేస్తే తమ దృష్టికి వస్తుందని, సమస్యను పరిష్కరించేంత వరకు అది తన దృష్టిలో, కార్యాలయంలో ఉంటుందన్నారు. సమస్యను పరిష్కరించి మళ్లీ సమస్య తెలిపిన వారికి తెలియజేస్తామన్నారు. ఇప్పటికే ఆ వ్యవస్థను పూర్తిస్థాయిలో సిద్ధం చేసినట్లు వివరించారు. అందరి ఆశీర్వాదంతో జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటే సంక్షేమ పాలన మరింతగా కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కేతా వేణుగోపాల్ రెడ్డి, జెడ్‌పిటిసి పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, మండల రూరల్ కన్వీనర్ జితేంద్ర నాగిరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ డాక్టర్ శ్రవణ్ కుమార్, సింగిల్ విండో సొసైటీ చైర్మన్ సానా వేణుగోపాల్ రెడ్డి, పిసిఎస్ చైర్మన్ బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, ఎంపిటిసి పెమ్మసాని వేణమ్మ అప్పారావుపాళెం సచివాలయ కన్వీనర్ హజరత్తయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ట్యాబ్‌లను అందజేస్తున్న ఎంఇఒ తోట శ్రీనివాసులు

ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని 8వ తరగతి చదువుతున్న అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు జగనన్న బైజూస్ ట్యాబ్స్‌ను ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు పంపిణీ చేశారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు జగనన్న ట్యాబ్స్‌ను మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉదయగిరి బిసి ఉర్దూ, ప్రాథమిక ఉన్నత పాఠశాల వెంకట్రావుపల్లి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరి, గురుకుల పాఠశాల గండిపాలెం పాఠశాలకు ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రంలో పరిశీలిస్తున్న అధికారులు

పోలింగ్ కేంద్రాల్లో పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి

ఎన్నికల పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డి, ఎంఇఒ మస్తాన్ వలి పరిశీలించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ హైస్కూల్ పోలింగ్ కేంద్రాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం జరిగే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భాగంగా పోలింగ్ కేంద్రాలను పరిశీలన చేస్తున్నామన్నారు. ఎన్నికలు జరిగే ప్రతి పోలింగ్ కేంద్రంలో ముఖ్యంగా ర్యాంప్, తాగునీటి సదుపాయం, రన్నింగ్ వాటర్‌తో కూడిన మరుగుదొడ్ల సదుపాయాలు కచ్చితంగా ఉండాలని, ఎన్నికలు జరిగే పోలింగ్ కేంద్రాల్లోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

అంగన్‌వాడీల అక్రమ అరెస్టులు దారుణం

కావలిలో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-కావలి రూరల్ : అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 42వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా కోటి సంతకాలతో జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్త పిలుపునివ్వగా పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేసి నిర్బంధించడం మార్గమధ్యలో బస్సులను ఆపివేయడం రైల్వే స్టేషన్‌లో ఆపివేయడం ఇలా ఇబ్బందులకు గురిచేయడాన్ని పోలీసుల తీరుపై ప్రభుత్వ పరిపాలనపై నిరసిస్తూ అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు ఉదయగిరి కూడలిలో ఉన్న అంబేద్కర్ బొమ్మ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం సిఐటియు నాయకులు, అంగన్‌వాడీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పాలనపై పోలీసుల తీరును తప్పుపడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు వీధులెక్కి 42 రోజులుగా పోరాడుతుంటే న్యాయమైన కోరికలను పరిష్కరించకపోగా రకరకాల నిర్బంధాలు, అక్రమ అరెస్టులు, హౌస్ అరెస్టులు, ఎస్మాలు ప్రయోగించి బెదిరింపులకు గురి చేస్తూ అంగన్‌వాడీ ఉద్యమాన్ని ఆపాలని ఈ ప్రభుత్వం చూస్తుందని ఇలాంటి బెదిరింపులు అదిరింపులకు పోరాటాలు ఆగవని, ఎన్నో పోరాటాలు చేసి ఎన్నో హక్కులను సాధించుకున్న చరిత్ర ప్రజలకు ఉందని తెలియజేశారు. ఈ ప్రభుత్వం చరిత్రను ఒకసారి పరిశీలించాలని ఇలాంటి నిర్బంధాలు ఇలా మొండిగా వ్యవహరిస్తున్నా ప్రభుత్వాన్ని చూసి ప్రజలు కార్మికులు విస్తుపోతున్నారన్నారు. ఇది రాక్షస ప్రభుత్వంలాగా కనపడుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్బంధాలను ఆపి అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లన్నింటినీ పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. వారి సమస్యలను పరిష్కరించేంత వరకూ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, పి.తిరుపాలు, సిఐటియు నాయకులు వై.కృష్ణమోహన్‌తో పాటు అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు రఘురామమ్మ, సుభాషిణి, కళావతి, సౌజన్య, ధనలక్ష్మితో పాటు అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

అనంతసాగరంలో...

అంగన్‌వాడీల రాస్తారోకో..

ప్రజాశక్తి-అనంతసాగరం : సిడిపిఒ నుండి ప్రిన్సిపల్ సెక్రటరీ వరకు సమ్మె నోటీస్ ఇచ్చి చట్టబద్ధంగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై దుర్మార్గంగా సమ్మె చేస్తున్న వారిని అరెస్టులు చేసి దీక్ష శిబిరాలను తొలగించడంపై నిరసనగా మండల కేంద్రంలో అంగన్‌వాడీలు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి అన్వర్‌బాషా మాట్లాడుతూ 42 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా లక్ష మందికి పైగా అంగన్‌వాడీ కార్యకర్తలు రోడ్డుపై ఉన్నారని తెలియజేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నా ప్రభుత్వం చర్చల్లో ఇచ్చిన హామీలు కూడా ఇప్పటికే అమలుపరచలేదన్నారు. సమ్మె విచ్ఛిన్నం చేయడం కోసం సిడిపిఒలు, సూపర్‌వైజర్లు అంగన్‌వాడీలను బెదిరిస్తూ వారిని మానసికంగా ప్రశాంతత లేకుండా ఇబ్బందులు గురిచేయడం దుర్మార్గమన్నారు. సమ్మె కొనసాగిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో కోటి సంతకాలతో ముఖ్యమంత్రికి ఇవ్వాలని విజయవాడకు వెళ్తుంటే వారిపై అక్రమంగా అరెస్టు చేసి దౌర్జన్యం చేసి దీక్ష శిబిరాన్ని తొలగించడం దారుణమన్నారు. జగన్ ప్రభుత్వం నిర్బంధానికి పూనుకుని అంగన్‌వాడీ, సిఐటియు నాయకులు కూడా అరెస్టు చేస్తోందన్నారు. దానిని రాష్ట్రంలోని ప్రజలందరూ ఖండించాలన్నారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు వేము పెంచలయ్య, ఐసిడిఎస్ అనంతసాగరం ప్రాజెక్టు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సునీత, నూర్జహాన్, అరుణ, పర్వీన్, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

ఉదయగిరిలో..

సిపిఎం నాయకుల నిరాహార దీక్ష

ప్రజాశక్తి-ఉదయగిరి : సమ్మె చేపడుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలపై నిరంకుశ ధోరణి వీడి వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు సిపిఎం రాష్ట్ర, జిల్లా కమిటీ పిలుపుమేరకు నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు సిఐటియు నాయకులు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో సిపిఎం నాయకులు నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు అంగన్‌వాడీలపై ప్రభుత్వం చేపట్టిన అక్రమ అరెస్టులు, నిర్బంధాలను నిరసిస్తూ ఈ దీక్షలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం ఓ వైపు చర్చలు జరుపుతూనే అంగన్‌వాడీలను తొలగించడం జగన్ నిరంకుశ పాలనకు అద్దం పట్టిందన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి బయల్దేరిన అంగన్‌వాడీలను అర్ధరాత్రి నిర్బంధాలను గురి చేయడం మహిళలకు అర్ధరాత్రి స్వేచ్ఛ విధానంపై జగన్ మొండివైఖరి మహిళలను అనేక ఇబ్బందులకు గురి చేసిందన్నారు. పాదయాత్రలో వెయ్యి రూపాయలు పెంచుతామన్న హామీనిచ్చిన ముఖ్యమంత్రి మహిళలపై ఇలా చేయడం సిగ్గుచేటన్నారు. 24వ తేదీన నిర్వహించే బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఫర్దీన్ బాషా, ఎంపిటిసి కాకు విజయ, కోడె రమణయ్య, వెంకటేశ్వర్లు, ఈర్ల సుజాత పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు చలో విజయవాడ పిలుపుమేరకు ప్రయాణిస్తున్న క్రమంలో పోలీసులు అడుగడుగునా ఆటంకాలు కలిగిస్తూ వారిని అడ్డుకొని కొన్నిచోట్ల అరెస్టులు కూడా చేశారు. ఇది చాలా దుర్మార్గమైన చర్యగా ఆత్మకూరు పట్టణంలోని పలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించి అంగన్వాడి కార్యకర్తల అరెస్టు చేయడంపై తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంట లక్ష్మీపతి, నాయకులు ఎం నాగేంద్ర, ఐద్వా నాయకురాలు గుల్జార్‌బేగం, ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు పి.యస్దాని, అంగన్‌వాడీ కార్యకర్తలు రమణమ్మ, విజయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో అంగన్‌వాడీల నిరసన ర్యాలీ

అంగన్‌వాడీల అరెస్టులు దారుణం : సిపిఎం, సిఐటియు

ప్రజాశక్తి-బిట్రగుంట : హక్కుల కోసం పోరాడుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలను అరెస్టు చేయడం దారుణమని బోగోలు మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య, సిఐటియు కార్యదర్శి చల్లా నరహరి పేర్కొన్నారు. బోగోలు మండలం సిపిఎం కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించి వారు మాట్లాడారు. సామరస్యంగా వారి హక్కుల కోసం పోరాడుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలపై ప్రభుత్వం దూకుడుగా ప్రవర్తిస్తుందని, వారి సమస్యలను తెలిపేందుకు వెళుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలపై పోలీసులు అరెస్టు చేయడం ప్రభుత్వం నియంత పాలనకు నిదర్శనమన్నారు. దానిని బోగోలు మండలం సిపిఎం, సిపిఐ పార్టీలు ఖండిస్తున్నాయని తెలియజేశారు. 24వ తేదీన బుధవారం రోజు వామపక్షాలు అన్ని కలసి తలపెట్టిన బంద్‌ను ప్రజలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బోగోలు సిపిఎం కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జల జీవన్ అమలుపై పరిశీలన

ప్రజాశక్తి-కావలి రూరల్ : మండలంలోని పలు పంచాయతీల్లో సోమవారం జలజీవన్ మిషన్ అమలు, స్వచ్ఛభారత్ పనితీరుపై కేంద్ర ఉన్నతాధికారులు పరిశీలించారు. కావలి గ్రామీణ నీటిపారుదల శాఖ డిఇ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జాతీయ వాష్ నిపుణులు ఎస్.పి. సేతి, డాక్టర్ జై భగవాన్ తదితరులు బృందం చలంచర్ల, కొత్తపల్లి, చెన్నాయపాలెం, ఆముదాలదిన్నె గ్రామాలలో పర్యటించి జలజీవన్ మిషన్ పనితీరును పరిశీలించారు. ఇప్పటికే ఈ మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పైప్ లైన్లను కొళాయిలను పరిశీలించి నీటి సరఫరాపై స్థానిక ప్రజలతో సమీక్షించారు. భవిష్యత్తులో నాణ్యమైన నీటిని ప్రతి మారుమూల గ్రామంలో అందించే క్రమంలో భాగంగా జలజీవన్ మిషన్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని నిర్ణయం తీసుకుందని సేథీ, జై భగవాన్‌లు స్పష్టం చేశారు. అదేవిధంగా స్వచ్ఛభారత్ అమలుపై పంచాయతీలోని ప్రముఖులతో సమీక్షించి ప్రజలను చైతన్యపరిచే విధంగా స్థానిక పరిపాలక సంస్థలు కీలకపాత్ర వహించాలని కోరారు. స్వచ్ఛభారత్ అమలుతో ప్రతిపౌరుడు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని పొంది తద్వారా గ్రామానికి దేశానికి సేవలందించే అవకాశాలు ఉంటాయన్నారు. కావలి మండలంలో విజయవంతంగా జలజీవన్ మిషన్ అమలు జరుగుతున్న తీరుపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామీణ నీటి పారుదల శాఖ డిఇ వెంకటేశ్వర్లు, ఎ.ఇ. కృష్ణ చైతన్యలను అభినంది స్తూ పలు సూచనలు అందించారు. డిఇ వెంకటేశ్వర్లు మండల పరిధిలో చేపట్టిన శాఖా పరమైన నివేదికను వారికి వివరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎ వి మోహన్ రావు, కొత్తపల్లి సర్పంచ్ చిమ్మిరి శ్రీహరినాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-కలిగిరి

కలిగిరి పంచాయతీలోని కలిగిరి టౌన్ అధ్యక్షుడు బండారు మల్లికార్జున ఆధ్వర్యంలో సోమవారం వైసిపి కార్యాలయాన్ని ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యాలయం ప్రతి ఒక్కరికీ ఉపయోగపడేలా ఉండే విధంగా చేస్తారని తెలిపారు. 2024లో తనను ఎంఎల్‌ఎగా గెలిపించి ముఖ్యమంత్రిని జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి పాలూరు మాల్యాద్రి రెడ్డి, మండల కన్వీనర్ కాటం రవీందర్‌రెడ్డి, బండారు మనోహర్, బండారు మధు, మండల వైస్‌ప్రెసిడెంట్ పొన్నం నాగేశ్వరావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

ఓటర్ల తుది జాబితా విడుదల

ప్రజాశక్తి-ఉదయగిరి

మాట్లాడుతున్న తహశీల్దారు శ్రీనివాసులరెడ్డి

ఉదయగిరి నియోజకవర్గంలో 2,38,571 ఓటర్లు తుది జాబితాను తహశీల్దార్ శ్రీనివాసులు రెడ్డి, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ శ్యామ్ విడుదల చేశారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఉదయగిరి నియోజకవర్గంలో 2,38,571 ఓటర్లు జాబితా విడుదల చేసి కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల తుది జాబితాను అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేస్తామన్నారు. 2023 అక్టోబర్ 27 తేదీ వరకు 2,38,628 ఓటర్లు ఉండగా 2024 జనవరి 22 తేదీ వరకు మార్పులు చేర్పులు తొలగింపులలో భాగంగా తుది జాబితాలో 2,38,571 ఓటర్లు ఉన్నారన్నారు. అనంతరం అన్ని పార్టీల రాజకీయ నాయకులతో తుది జాబితాపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ప్రజాశక్తి-సంగం : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంగం తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం తహశీల్దార్ నాగరాజు ఓటర్ లిస్ట్ తుది జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఓటర్ లిస్ట్‌లను బిఎల్‌ఒలకు అందించారు. అనంతరం కార్యాలయ నోటీస్ బోర్డులో ఓటర్ లిస్ట్‌ను ఏర్పాటు చేశారు. మండలంలోని అన్నీ సచివాలయాలలో ఓటర్ లిస్ట్‌లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటును పరిశీలించుకోవాలని సూచించారు. డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ కుమార్, బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

నివాళులుర్పిస్తున్న ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

బోగిరి మణెమ్మకు ఎంఎల్‌ఎ నివాళులు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు పంచాయతీ మాజీ సర్పంచ్ బోగిరి మణెమ్మ సోమవారం తెల్లవారుజామున అకాల మరణం చెందారన్న విషయం తెలుసుకున్న ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, కావలి నియోజకవర్గం టిడిపి నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి సోమవారం బోగోలులోని మణెమ్మ నివాసానికి చేరుకొని ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బోగోలు మాజీ సర్పంచ్‌గా ఆమె చేసిన సేవలను, అభివృద్ధిని ఈ సందర్భంగా వారు కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు

ప్రజాశక్తి-ఉదయగిరి

గండిపాలెం గురుకుల పాఠశాలలో సరస్వతి విగ్రహం, కంప్యూటర్ ల్యాబ్‌ను పూర్వ విద్యార్థుల సంఘం ఎఎఎజి ఏర్పాటు చేశారు. సోమవారం మండల పరిధిలోని గండిపాలెం గురుకుల పాఠశాలలో పూర్వ విద్యార్థుల సంఘం ఎఎఎజి ఆధ్వర్యంలో సరస్వతి విగ్రహం ప్రతిష్ట కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటును చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ గణపతి సహిత సరస్వతిదేవి విగ్రహం ఏర్పాటుతోపాటు ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సహకారంతో అత్యాధునిక పరిజ్ఞానం ఉన్న కంప్యూటర్లను విద్యార్థులకు ఉచితంగా అందుబాటులో తెచ్చామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అతి ఉన్నత స్థాయికి చేరి మరెన్నో ఉన్నత శిఖరాలు చేరాలని వారు ఆకాంక్షించారు.

ఏర్పాటు చేసిన ల్యాబ్

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 65 of 2023
M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Buchireddypalem, SPSR Nellore District. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.
Versus
1. **Patan Imran Khan** and 3 Others ... Opponents.
Notice
To,
Opp-1. **Patan Imran Khan,** S/o **Riyaz,** Occ: Business., resident at D.No.3-125, Kappala Daruvu, Tallapudi - 524344, Muthukuru, SPSR Nellore District.
Opp-2. **Shaik. Gulzara Begum,** D/o **Kadhar Hussain,** Occ: MPHA (F), Primary Health Centre, Dagadarthi Mandal, SPSR Nellore District. resident at 12/3-189, Old Hospital Road, Porlakatta - 524001, Sundharaiah Nagar,SPSR Nellore District.
Opp-3. **Devaki Mahesh Kumar,** S/o **Venkateswarlu,** Occ: Business., resident at D.No.26-9-287, Vinayaka Veedi, B.V.Nagar-524004, SPSR Nellore District.
Opp-4. **Patan Habida Bee,** W/o **Patan Riyaz,** Occ: Business., resident at Kappala Daruvu, Vallur-524344, Muthukuru, SPSR Nellore District.
పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024ది**కి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 40 of 2023
M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Buchireddypalem, SPSR Nellore District. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.
Versus
1. **Thiruveedhula Aruna** and 4 Others ... Opponents.
Notice
To,
Opp-1. **Thiruveedhula Aruna,** W/o **Prasad,** Occ: Water Plant.,resident at Gamallapalem, Dame gunta, Kodavaluru -524316, SPSR Nellore District.
Opp-2. **Thiruveedhula Karthik,** S/o **Prasad,** Occ: Police Constable., GRP Guntakal, Govt. Railway Police Station, Nellore, SPSR Nellore District. resident at Gamallapalem, Dame gunta, Kodavaluru - 524316, SPSR Nellore District.
Opp-4. **Nandala Suresh,** S/o **Sankara Rao,** Occ: Police Constable., GRP Guntakal, Govt. Railway Police Station, Nellore, SPSR Nellore District. resident at D.No.1-232, Mixed Colony, Leguntapadu, Kovur-524132, SPSR Nellore District.
Opp-5. **Thiruveedhula Rama Krishna Prasad,** S/o **Yelamandaiah,** Occ: Asst. Telecom Technician Telecom Service, Bharat Sanchar Nigam Limited, Kovur, SPSR Nellore District. resident at Gamallapalem, Damegunta, Kodavaluru -524316, SPSR Nellore District.
పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024ది**కి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 66 of 2023
M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Buchireddypalem, SPSR Nellore District. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.
Versus
1. **Pendem Srinivasulu** and 3 Others ... Opponents.
Notice
To,
Opp-1. **Pendem Srinivasulu** S/o **Venkataiah,** Occ: Transport Business., resident at Chinnabbipuram, Anumasamudrampeta, Peddabbipuram, SPSR Nellore District-524304.
Opp-2. **Padidapu Suneel Kumar,** S/o **Brahmaiah,** Occ: Senior Assistant, Medical and Health Department, Primary Health Center, Chakalikonda, SPSR Nellore District. resident at 20-1248-2, Kotamitta Road, Nellore- 524001.
Opp-3. **Pulla Sreedhar,** S/o **Venkata Rathnam,** Occ: Business., resident at PRR Colony, Kovur, SPSR Nellore District-524137.
Opp-4. **Pendem Sampurna,** W/o **Srinivasulu,** Occ: House Wife., resident at Chinnabbipuram, Anumasamudrampeta, Peddabbipuram, SPSR Nellore District-524304.
పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024ది**కి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 44 of 2023
M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.
Versus
1. **Gunda Sreenivasa Rao** and 5 Others ... Opponents.
Notice
To,
Opp-1. **Gunda Sreenivasa Rao,** S/o **Kondaiah,** Occ: Business., resident at Chakalakonda, Vinjamuru-524221, Near Ravi School, SPSR Nellore District.
Opp-3. **Gottigundala Subbarayadu,** S/o **Chinna Nagaiah,** Occ: Secondary Grade Teacher, M.P.P. School, Janardhana Puram, Vinjamur Mandal-524221, SPSR Nellore District., resident at Virat Nagar, Vinjamur-52426, SPSR Nellore District.
Opp-4. **Gunda Ravi Babu,** S/o **Kondaiah,** Occ: School Asst. English, Z.P.P. High School, Kaligiri Mandal -524224, SPSR Nellore District., resident Teachers Colony, Near Ravi High School, Vinjamur-524228, SPSR Nellore District.
Opp-5. **Nallabothula Venkataiah,** S/o **Vengaiah,** Occ: Secondary Grade Teacher, M.P.P. School, Gundemadakala BC, Vinjamur Mandal-524228, SPSR Nellore District., resident at Vengamma Nagar, Utukuru-524338, SPSR Nellore District.
Opp-6. **Akkalareddy Prathap Reddy,** S/o **Konda Reddy,** resident at Balaram Nagar, Buchireddypalem-524305, SPSR Nellore District.
పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024ది**కి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 51 of 2023
M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Railway Road, Kavali, SPSR Nellore District. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.
Versus
1. **Palepu Prasad** and 5 Others ... Opponents.
Notice
To,
Opp-2. **Boddu Venkateswarlu,** S/o **Penchalaiah,** Occ: Custodlam (Process Server), Registrar Of High Court Department, Kovur, SPSR Nellore District. resident at 12/19, near Ramalayam, Bujabuja Nellore-524004, SPSR Nellore District. Andhra Pradesh.
Opp-3. **Ponthagan Mallikarjuna,** S/o **Venkayya,** Occ: Record Asst. Principle Junior Civil Judge, Kovur Department, SPSR Nellore District. resident at Harijanawada, Parlapalli Village-524312, Vidavaluru Mandal, SPSR Nellore District. Andhra Pradesh.
Opp-4. **Sarvepalli Suresh Babu,** S/o **Chinna Bujjaiah,** Occ: Police Constable, APSP Battalion, Venkatagiri., resident at 2-9-159, Konetikayyalu, Kovur Town-524137, SPSR Nellore District. Andhra Pradesh.
Opp-5. **Sunki Vinay Kumar,** S/o **Anki Reddy,** Occ: Process Server, Registrar Of High Court Department, Kovur, SPSR Nellore District. resident at 9-6-8, V.N.R. Street, Kovur -524137, SPSR Nellore District. Andhra Pradesh.
పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024ది**కి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

IN THE COURT OF THE HON'BLE XXI TH JUNIOR' CIVIL JUDGE; CITY CIVIL COURT AT HYDERBAD
O.S.NO. 2010 OF 2020
Between:
M/s. Aurobindo Pharma Ltd., ...Plaintiff
AND
Addanki. Jyothi & Others ...Defendants
To,
1. ADDANKI, JYOTH, D/O A. SRINIVASULU KONERU RAJU PALEM - VILLAGE TELLAKURU - MANDAL NELLORE- DIST, A.P-524156
...Defendants No. 1
WHEREAS the Plaintiff Company filed the above suit against you for recovery of damaged, the above suit is posted to 12-02-2024 for your appearance, you are hereby summoned to appear either in person or through your pleader with your defence if any at 10.30 a.m., on the above said date before the Hon'ble Court failing which the suit will be heard and determined exparte.
// BY ORDER OF THE COURT//
K. VENU GOPAL REDDY
K. NARA SIMHA REDDY
ADVOCATE'S
#4-72/2/A, 1ST FLOORE
OPP: MEE SEVA & GHMC
CHANDANAGAR,
HYDERBAD-144

ఓటర్ల సవరణలను పూర్తి చేశాం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

వివిధ దరఖాస్తుల ద్వారా అందుకున్న 92,500 ఓటర్ల సవరణలను అత్యంత పారదర్శకంగా పూర్తి చేశామని, నగర వ్యాప్తంగా చేపట్టిన ఓటరు అవగాహన సదస్సులతో 58 వేల నూతన ఓటర్ల దరఖాస్తులు అందుకొని ముగ్గురు ఎఇఆర్ఒల పర్యవేక్షణలో పూర్తిస్థాయిలో విచారించి అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించామని కమిషనర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని సిటీ నియోజకవర్గం – 117, ఓటర్ డ్రాఫ్ట్ రోల్ 2024 లిస్ట్ ను సోమ వారం విడుదల చేశారు.

ఓటరు లిస్టును చూపిస్తున్న దృశ్యం

అనంతరం ఆయన మాట్లాడుతూ విడుదల చేసిన ఓటరు జాబితాలను సంబంధిత అన్ని పోలింగ్ స్టేషన్లతో పాటు నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రదర్శనకు ఉంచామన్నారు.

సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

మాట్లాడుతున్న జనసేన నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నెల్లూరు నగరంలో జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తతంగా తీసుకెళ్లాలని జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మను క్రాంత్ రెడ్డి పిలుపుని చ్చారు. సోమవారం నగరంలోని పూలే విగ్రహం వద్ద మన నెల్లూరుసిటీ – మన మన క్రాంత్ రెడ్డి పేరుతో ఏర్పాటు చేసిన పోస్టర్లను ఆయన ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైఎస్ జగన్ బూటకపు హామీలకు, మాయ మాటలకు మోసపోయిన ప్రజలు ఆయనకు ఓటు వేసి కష్టాలు తెచ్చుకున్నారన్నారు. అలాంటి తప్పు మరోసారి జరగకుండా రానున్న ఎన్నికల్లో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాల న్నారు.కార్యక్రమంలోకొట్టే వెంకటేశ్వర్లు, షేక్ ఆలియా, కంతర్, పవన్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

పొలంలో అక్రమంగా గుంతలు

- ఆవేదన వ్యక్తం చేసిన బాధిత రైతు

ప్రజాశక్తి-సీతారామపురం

పొలం యజమాని అనుమతి లేకుండా కొంతమంది అక్రమంగా తన పొలంలో ఉపాధి హామీ పథకం ద్వారా గుంతలు తీశారని, తద్వారా వ్యవసాయ భూమి వ్యవసాయానికి పనికి రాకుండా చేశారని సీతారామపురానికి చెందిన తోట వెంకటరత్నం అనే రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఆదివారం ఆయన విలేకరులతో ఆవేదనను వ్యక్త పరిచాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామపురం గ్రామపంచాయతీ పరిధిలో సర్వే నెంబర్ 346-2,349-1 లలో కలిపి మొత్తం 3.90 ఎకరాల భూమి తనపై ఉందని, అయితే ఈ మధ్యకాలంలో పొలం బీడుగా ఉన్న సమయంలో తన అనుమతి లేకుండా రాత్రికిరాత్రి జెసిబిల సహాయంతో ఉపాధి పనుల రూపంలో పెద్దపెద్ద గుంతలు తీసి భూమిని వ్యవసాయానికి పనికి రాకుండా చేశారని ఆవేదన వ్యక్తం

చేశాడు. సుమారు తన పొలంలో బౌండరీ టెంచ్, థగ్ ఆఫ్ ఫౌండు అని పేర్లతో పనులను జెసిబి మిషన్ల ద్వారా అక్రమంగా చేయించి సుమారు 7లక్షల పదివేల రూపాయల బిల్లులు స్వాహా చేసినట్లు ఆయన ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా రైతు భూమి పక్కనే ఉన్న ఫైబర్ చెక్డ్యామ్ రిపేరు మెయింటెనెన్స్, మరొక చెక్ డ్యామ్‌లో ఉపాధి పనులను చేయిస్తున్నట్లుగా రికార్డులలో సృష్టించి పనులు చేయకుండానే సుమారు 4 లక్షల 30 వేల రూపాయల ప్రభుత్వ సొమ్మును కాజేశారని ఆయన తెలిపారు. ఈ అవినీతి పనులకు ఉపాధి సిబ్బంది సీనియర్ మేటీలు కలిసి అవినీతి సొమ్మును కాజేశారని ఆరోపించారు. తనకు జరిగిన నష్టాన్ని పలుమార్లు ఉపాధి సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా వారి నుండి సరైన స్పందన లేదని, ఇదేవిధంగా పంచాయతీలో అనేక మంది పొలాల్లో రైతులతో సంబంధం లేకుండా ఉపాధి అక్రమార్కులు గుంతలు చేయించి భూములను వ్యవసాయానికి పనికి రాకుండా చేస్తున్నారని ఆరోపించాడు. అయితే తన పొలంలో ఎటువంటి అనుమతులు లేకుండా గుంతలు తీసినందుకు తనకు జరిగిన అన్యాయాన్ని సంబంధిత ఉన్నతాధికారులు విచారించి న్యాయం చేయాలని రైతు కోరుతున్నట్లు తెలియజేశారు. తన భూమిలో జరిగిన అవినీతికి గానూ అక్రమార్కుల నుండి పూర్తి నష్టపరిహారం చెల్లించి వ్యవసాయనికి అనుకూలంగా భూమిని ఏర్పాటు చేయాలని రైతు కోరుతున్నామన్నారు.

కులగణనలో వరిగొండ ముందంజ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 19వ తేదీ నుంచి కులగణన ప్రక్రియ ప్రారంభించిన విషయం విధితమే. ఈ మేరకు చేపట్టిన కుల గణన ప్రక్రియలో తోటపల్లిగూ డూరు మండలం, వరిగొండ పంచాయతీ ముందంజలో ఉన్న ట్లు నోడల్ అధికారి పి.వి.ఎ.ఎ స్.టి రాంప్రసాద్ తెలిపారు. సోమవారం వరిగొండ బిట్-1 సచివాలయం పరిధిలో జరు గుతున్న కులగణన ప్రక్రియపై రాంప్రసాద్ పంచాయతీ కార్య దర్శి జి. శ్రీధర్ కలసి కుల గణన ప్రగతిపై సమీక్ష నిర్వ హించారు. కులగణన 50 శా తానికి పైగా పూర్తయినట్లు పంచాయితీ కార్యదర్శి శ్రీధర్ నోడల్ అధికారి రాంప్రసాద్ కు తెలిపారు.

అవగాహన కల్పిస్తున్న పోలీసులు

హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేని ప్రయాణం సురక్షితం కాదని మోటర్ వాహన తనిఖీ అధికారి బాలమురళీకష్ణ తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్స వంలో భాగంగా ఉప రవాణా కమిషనర్ వారి కార్యాలయంలో డ్రైవింగ్ లైసెన్స్ ఉత్తీర్ణత పరీక్షకై హాజరైన అభ్యర్థులతో సోమవారం రహదారి భద్రత అవగాహన సదస్సు సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారులు పూర్ణచంద్రరావు, రఘు వర్ధన్ రెడ్డి తో కలిసి ఆయన నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమన్నారు.

వైఎపి నీడ్ జగన్ కార్యక్రమం

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగనే ఎందుకు కావాలి! కార్యక్రమం లో భాగంగా సోమవారం 31వ డివిజన్ లోని చవటమిట్ట ప్రాంతంలో గడపగడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివద్ధిని గురించి ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసు కున్నారు.కార్యక్రమంలో నాయకులు, ఆ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

కోటంరెడ్డి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నెల్లూరు రూరల్ నియోజకవర్గం, 30వ డివిజన్ చంద్రబాబు నగర్, శ్రామిక నగర్, నక్కా గోపాల్ నగర్‌లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సతీమణి కోటంరెడ్డి సుజితమ్మ, కుమార్తెలు హైందవి, వైష్ణవి ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరిం చాలని, చంద్రబాబు నాయుడుకి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు.

ఎన్నికలకు ముందంజలో బిఎస్‌పి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సార్వత్రిక ఎన్నికలు సమీపించిన ప్రస్తుత పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ లో ప్రధాన రాజకీయ పార్టీల న్నీ ఆ దిశగా ముమ్మర కసరత్తు సాగిస్తున్నాయి. అధికార వైసిపి ఇప్పటికే నాలుగు విడతల్లో లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాలకు అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. అ యితే బహుజన సమాజ్ పార్టీ మినహా నెల్లూ రు జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీ (వైసీపీ, తెలు గుదే శం, బీజేపీ), లు ఇప్పటి వరకు అసెంబ్లీ ని యోజకవర్గ స్థానా లకు అభ్యర్థులను ప్రకటించలేదు.

ప్రగతి యూనిట్స్ ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నెలూరు నగర పరిధిలోని సుభేదారుపేటలో సోమవారం నెల్లూరు పట్టణ సమాఖ్య ప్రగతి యూనిట్స్‌ను ఎంఇపిఎంఎ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర ప్రారంభించారు. స్థానిక కార్పొరేటర్ కాయల సాహిత్య , ఇన్‌ఛార్జి కాయల సురేష్ మిషన్ బటన్ నొక్కి ప్రారంభించగా, తల్పగిరి రంగనాయకుల దేవస్థానం చైర్మన్ శివకుమార్ జాకెట్ నుడి డిజైన్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా గ్రాంట్ రూపం లో పొందిన యూనిట్ ను విజయవంతంగా నడిపి, ఇంకొక యూనిట్ ను ప్రారంభించే విధంగా విజయవంతంగా నడపాలని తెలిపారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (సెబ్) అధికారులు సోమవారం ఆకస్మిక దాడులు చేశారు. ఈ దాడుల్లో మండల పరిధిలోని చిన్నకూరు క్రాస్ రోడ్ వద్ద అక్రమ మద్యం బాటిళ్లతో వెళ్తున్న టి. రోశయ్యను సెబ్ ఇన్‌స్పె క్టర్ ఎస్. శ్రీనివాసరావు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 15 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చే స్తున్నారు. ఈ దాడులలో హేడ్ కానిస్టేబుల్ ఎస్. బాబు, సతీష్, కానిస్టేబుల్ హెచ్. శ్రీహరి పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-నెల్లూరు

జాతీయ రహదారి భద్రత మాసో త్సవంలో భాగంగా ఉప రవాణా కమిషనర్ వారి కార్యాలయంలో డ్రైవింగ్ లైసెన్స్ ఉత్తీర్ణత పరీక్షకై హాజరైన అభ్యర్థులతో రహదారి భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారి బాలమురళీకష్ణ సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారులు పూర్ణచంద్రరావు, రఘు వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదభరితమని తెలియజేశారు.ఐఎస్ఐ మార్క్ ఉన్న నాణ్యమైన హెల్మెట్లు మాత్రమే ధరించాలని లేదంటే ప్రమాదం జరిగినప్పుడు ప్రమాద తీవ్రత ఎక్కువ ఉండవచ్చని ఈ సందర్భంగా మోటార్ వాహనాల తనిఖీఅధికారి బాలమురళీకష్ణ తెలియజేశారు.డ్రైవింగ్ కూడా తమ సామాజిక బాధ్యతగా గుర్తెరిగి చేయాలని అన్నారు.కారు నడిపే డ్రైవరుతోపాటు ముందు సీట్లో ప్రయాణికుడు విధిగా సీట్ బెల్ట్ ధరించాలని కూడా ఈ సందర్భంగా తెలియజేశారు.

అర్జీ వివరాలు తెలుసుకుంటున్న దృశ్యం

'స్పందన'లో అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని ఎస్‌పి కార్యాలయంలో నిర్వహించిన 'స్పందన' కార్యక్రమంలో బాధితులనుంచి 90 ఫిర్యాదులు స్వీకరించినట్లు అడిషినల్ ఎస్‌పి సిహెచ్ సౌజన్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ గహ హింస, అధిక కట్నం, చెడు వ్యసనాలకు బానిసై మహిళలను వేధింపులకు గురి చేస్తున్న ఫిర్యాదులు అందిన తక్షణమే స్పందించి, చట్టపరమైన చర్యల ద్వారా బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించామన్నారు. ఇళ్ళ ప్లాట్లపై, పొలాలపై, ఇళ్ళ నిర్మించుకోనుటకు బ్యాంక్ ద్వారా లోనులు ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి నగదు తీసుకొనే వారిని నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ, సాఫ్ట్ వేర్ రంగాలలో ఉద్యోగాలు కల్పించినట్లు నకిలీ దవీకరణ పత్రాల ద్వారా లక్షలు వసూలు చేస్తూ యువతను మోసం చేసే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. దొంగతనం కేసులలో సాంకేతికత ఆధారంగా ముద్దాయిల ఆచూకీ కనుగొని చోరీ సొత్తు రికవరీనకు ప్రత్యేక చొరవ చూపించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు, అనుమానాస్పద మరణాల కేసులలో ఎలాంటి అలసత్వం లేకుండా దర్యాప్తు వేగవంతం చేసి త్వరగా పరిష్కారం చూపించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వద్ధాప్యంలో కన్నవారిని కష్ట పెట్టవద్దు. వారి బాగోగులు మీ బాధ్యత. సంబంధిత ఫిర్యాదులపై వెంటనే స్పందించి వారికి ఉపశమనం కలిగించాలన్నారు. ఎస్‌పి కార్యాలయం నిర్వహించిన స్పందనలో కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు, ఉద్యోగాలు, వద్ద తల్లిదండ్రులు వేధింపులు, నమోదైన కేసులలో పురోగతి, భూ, ఆస్థి వివాదాలు, ఇతర వివాదాలు మరియు సమస్యల ఫిర్యాదులు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు పాల్గొన్నారు.